# 139

**I**

Total No. of Questions : 10

Total No. of Printed Pages : 3

Reg. No. | | | | | | | | | |

## Part – III
## TELUGU
## Paper – I
## (Modern Language)

Time : 3 Hours Max. Marks : 100

సూచన : ప్రశ్న పత్రము ప్రకారము వరుస క్రమంలోనే సమాధానాలు రాయండి.

**I.** ఈ క్రింది పద్యాలలో ఒక దానికి సమగ్ర వ్యాఖ్యను రాయండి. **(1×8=8)**

1) నిండు మనంబు నవ్య నవనీత సమానము, పల్కు దారుణా
ఖండల శస్త్ర తుల్యము జగన్నుత విప్రుల యందు ; నిక్క మీ
రెండును రాజులందు విపరీతము ; గావున విప్రుఁడోపు, నో
పండతి శాంతుఁడయ్యు నరపాలుఁడు శాపము గ్రమ్మఱింపగన్.

2) అరదము డిగ్గి ప్రేమ దొలఁకాడ న సంభ్రముఁడై రమా మనో
హర చరణారవింద యుగళార్చన నిర్దళితాభిలాషు నీ
శ్వర కరుణావలోకన సుజాత సమగ్ర మనోరథున్ సుతున్
గరమనురక్తి డాసి పులకల్ నవలొత్త ఁబ్రమోదితాత్ముఁడై.

**II.** ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ వ్యాఖ్యలు రాయండి. **(2×4=8)**

1) ఏను గర్వర్థ మర్థినై మానవేశ ! కడగి వచ్చితి.
2) ఇచ్చట మఱి నాకు శుభములేల ఘటించున్.
3) చండాలుఁడుండేటి సరిభూమి యొకటే.
4) కులము కన్న భువిని గలిమి యెక్కువ సుమీ.

**III.** క్రింది వాటిలో ఒక దానికి 25 పంక్తులలో సమాధానం రాయండి. **(1×7=7)**

1) ధ్రువుడి నగర ప్రవేశాన్ని వర్ణించండి.
2) కంచర్ల గోపన్న విషయమై ప్రచారంలో ఉన్న అంశాలను వివరించండి.
3) వేమన వేదంలోని వస్తుతత్వాన్ని వివరించండి.

**IV.** ఈ క్రింది వానిలో రెండింటికి 5 లేక 6 పంక్తులలో సంక్షిప్త సమాధానాలు రాయండి. **(2×4=8)**

1) ఉదంకుడు పేష్యునకు శాపం ఎందుకిచ్చాడు ?
2) పోతన రచనలు.
3) అన్నమయ్య రచనలు.
4) శతక లక్షణాలు.

**V.** ఈ క్రింది వానిలో ఒక దానికి 25 పంక్తులలో సమాధానం రాయండి. **(1×7=7)**

1) మిత్రభేదం పాఠ్యభాగం ద్వారా తెలియవచ్చే నీతిని వివరింపుము.
2) ఆంధ్రుల ఆచార వ్యవహారాలను తెల్పండి.
3) పొడుపు కథల పుట్టుక వ్యాప్తి గురించి వివరంగా రాయండి.

**VI.** ఈ క్రింది వానిలో రెండింటికి 5 లేక 6 పంక్తులలో సంక్షిప్త సమాధానాలు రాయండి. **(2×4=8)**

1) వర్ధమానుడు వ్యాపారం కోసం ఎలాంటి ఏర్పాట్లు చేసుకున్నాడు ?
2) సంఘ జీవితం అంటే ఏమిటి ?
3) పింగళి లక్ష్మీకాంతం గారి గురించి రాయండి.
4) జానపద విజ్ఞానం అంటే ఏమిటి ?

**VII.** అ) క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. **(5×1=5)**

1) ఉదంకుడు ఏమి తేవడానికి పేష్యుని దగ్గరకు వెళ్ళాడు ?
2) త్యాగయ్య గురువు ఎవరు ?
3) త్యాగరాజు ఆరాధనోత్సవాలలో ఆలపించే అయిదు కృతులను ఏమంటారు ?
4) వేమనను వెలుగులోకి తెచ్చిన వారెవరు ?
5) నన్నయ రచించిన వ్యాకరణ గ్రంథం ఏది ?

ఆ) క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. **(5×1=5)**

1) సూరి అంటే అర్థం ఏమిటి ?
2) ఖండ వల్లి లక్ష్మీరంజనం గారు స్థాపించిన కళాశాల ఏది ?
3) భౌతిక ద్రవ్యాపేక్ష ఏమాత్రం లేని కళ ఏది ?
4) లలిత కళల్లో సమాహార కళ ఏది ?
5) 'స్టాండర్డ్ డిక్షనరీ ఆఫ్ ఫోక్‌లోర్' అనే గ్రంథ రచయిత ఎవరు ?

**VIII.** అ) ఈ క్రింది వాటిలో మూడింటికి 20 పంక్తులలో సమాధానాలు రాయండి. **(3×6=18)**

1) కావ్య భేదములను తెల్పుము.
2) కావ్య హేతువులను వివరింపుము.
3) కావ్య ప్రయోజనాలను విశ్లేషింపుము.
4) రసం అంటే ఏమిటో తెలిపి ? రస సంఖ్యను వివరింపుము.
5) విభావాను భావములను గురించి తెలియజేయుము.
6) సాత్త్విక భావములను వివరింపుము.

ఆ) క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. (6×1=6)

1) భీమఖండంలో యక్షగాన ప్రశంస చేసిన కవి ఎవరు ?

2) గద్య పద్యాలతో కూడుకున్న కావ్యాన్ని ఏమంటారు ?

3) 'కావ్యా లోకం' గ్రంథకర్త ఎవరు ?

4) దివాకర్ల వేంకటావధాని పిన తండ్రి ఎవరు ?

5) రస పదానికి ఋగ్వేదంలో గల అర్థాలేమిటి ?

6) అద్భుతానికి స్థాయి భావం ఏది ?

IX. అ) ఈ క్రింది వానిలో ఒకదానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. (1×5=5)

1) శార్దూలము.

2) తేటగీతి.

3) సీసము.

ఆ) క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. (5×1=5)

1) గణాలు ఎలా ఏర్పడతాయి ?

2) నల – నగ – సల – భ – ర – త అనే గణాలను ఏమంటారు ?

3) పద్యపాదంలోని రెండవ అక్షరాన్ని ఏమంటారు ?

4) సీస పద్యం ఏ వర్గానికి చెందుతుంది ?

5) 14 వ అక్షరం యతి స్థానంగా గల వృత్త పద్యం ఏది ?

X. అ) ఈ క్రింది వానిలో ఒకదానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. (1×5=5)

1) ఉల్లేఖము

2) శ్లేష

3) యమకము.

ఆ) క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. (5×1=5)

1) సామాన్య, విశేషములను చెప్పునది ఏ అలంకారము ?

2) "మదము చేత నేనుగు, ప్రతాపము చేత రాజు ప్రకాశించును". ఇది ఏ అలంకారము ?

3) దృష్టాంతాలంకారమునకొక లక్ష్యమును వ్రాయుము.

4) శబ్దాలంకారాలు దేనిని ఆశ్రయించి ఉంటాయి ?

5) విడిచిపెట్టిన పదాన్ని తిరిగి స్వీకరిస్తే అది ఏ అలంకారము ?

---